ప్రజాశక్తి

బుధవారం 16 ఆగష్టు 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



బాపట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ

జిల్లా పురోభివృద్ధికి ఐక్యంగా కృషి

బాపట్ల ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ

4లో



బోల్తా పడిన పాఠశాల బస్సు

పాఠశాల బస్సు బోల్తా..

20 మంది విద్యార్థులకు గాయాలు

3లో



మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

ఉద్రిక్తంగా పాకల సర్పంచ్ ఎన్నిక

3లో



జిల్లా జాతీయోద్యమ త్యాగమూర్తుల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నాగార్జున

త్యాగధనుల స్ఫూర్తితో

జిల్లాను ప్రకాశింపజేద్దాం..



జాతీయజెండాను ఆవిష్కరించిన మంత్రి

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు
- సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎందరో త్యాగధనుల స్ఫూర్తితో ప్రకాశం జిల్లా ఏర్పడిందని, అందరి సహకారంతో జిల్లాను సమగ్రాభివృద్ధితో ప్రకాశింపజేద్దామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరి సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. దేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని 2లో

త్యాగధనుల స్ఫూర్తితో జిల్లాను ప్రకాశింపజేద్దాం..

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జిల్లా ఇన్‌చార్జి మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాటం, త్యాగం, కృషి ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, అమర వీరులకు నివాళు లర్పిస్తున్నామన్నారు. ప్రజల ముఖాలలో చిరునవ్వును చిందించాలనే ఆశయంతో సాధ్యమైన మేరకు సమస్యలు పరిష్కరించటానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మే నెల తొమ్మిదవ తేదీన ప్రారంభించిన 'జగనన్న కు చెబుదాం' కార్యక్రమంలో ఇప్పటి వరకు జిల్లాకు సంబంధించి 9053 సమస్యలు అందగా 79 శాతం అనగా 7166 సమస్యలను పరిష్కరించామన్నారు. మిగిలిన 1967 సమస్యలను నిర్ణీత గడువులోనే పరిష్కరించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. జూలై నెలలో సిఎం ఆదేశాల మేరకు చేపట్టబడిన 'జగనన్న సురక్ష' కార్యక్రమములో గ్రామ/ వారు వాలంటీర్లు తమకు అప్పగించిన ఇళ్ళలో ఉన్న ప్రజలకు అవసరమైన సేవల వినతులను గుర్తించి పరిష్కరించారన్నారు. జిల్లాలో 4,64,646 వినతులలో 99.8 శాతం 4,63,810 వినతులను పరిష్కరించామన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని, వైఎస్ఆర్ రైతు భరోసా- పిఎం కిసాన్ పథకంలో జిల్లాలో 2019-20 నుండి 2022-23 సంవత్సరాలకు 1421.76 కోట్ల రూపాయలను రైతు ఖాతాలలో జమచేశామన్నారు. 2023-24 సంవత్సరానికి మెదటివిడతగా 213.8 కోట్ల రూపాయలను 2,84, 013 మంది రైతుల ఖాతాలలో జమచేసి రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచామన్నారు. ఉచిత పంటల బీమా పథకం ద్వారా గత మూడేళ్లలో ఖరీఫ్ 2019 నుండి ఖరీఫ్ 2021 వరకు మొత్తం 527.39 కోట్ల రూపాయలును భీమా పరిహారము 2,6506 మంది రైతుల ఖాతాలలో జమచేశామన్నారు. జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరములో ఉద్యాన పంటల అభివద్ధికి సమగ్ర ఉద్యాన పంటల అభివద్ధి మిషన్ పథకంలో 15.81 పదిహేను కోట్లతో పండ్లు, కూరగాయలు, పూల తోటల విస్తరణ, సమగ్ర సస్య రక్షణ పథకం, , ఫారం పాండ్స్ నిర్మాణం, ప్యాక్ హౌస్ లు, శీతల గిడ్డంగుల నిర్మాణం, షేడ్ నెట్స్, పాలీహౌస్‌ల నిర్మాణం, యాంత్రీకరణ, రైతులకు శిక్షణా కార్యక్రమాలు అమలుపరుస్తున్నామన్నారు.

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు

కార్యక్రంలో భాగంగా మొదటి దశలో 73,993 గహాలను రూ. 1,331 కోట్ల రూపాయలతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మంజూరు చేసి నిర్మాణం చేపట్టామన్నారు. జిల్లాలో పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ అన్ని ప్యాకేజి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కందుల ఓబుల రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయరు ప్రాజెక్ట్, పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయరు ప్రాజెక్టు నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి మలికా గార్గ్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జెసి కె.శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జెండా ఎగరేయాలంటే అద్దె చెల్లించాల్సిన దుస్థితి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతోన్మాద ప్రభుత్వం ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగరేయాలంటే 10 లక్షల నగదు చెల్లించి జాతీయ జెండా ఆవిష్కరించాల్సిన నీచ పరిస్థితికి తీసుకువచ్చిన ఘన చరిత్ర బిజెపి పార్టీకి ప్రభుత్వానికి చెల్లుతుందని సిపిఎం మండల కార్యదర్శి బడుగు వెంకటేశ్వర్లు విమర్శించారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సూర్రెడ్డి రమణారెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెలుగొండయ్య రాములు, కెవిపిఎస్ నాయకుడు కత్తి ఏవో, గ్రామీణ వైద్య సంఘం నాయకులు ఉంద్రా వినయ్, ఉపాధి కూలీల సంఘం నాయకులు కత్తి మత్తయ్య, గూడూరు కొండయ్య, నాగులూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎగరని జాతీయ జెండా

ప్రజాశక్తి - టంగుటూరు

టంగుటూరు మండల కేంద్రంలో కీలకమైన ఉపాధి హామీ పథకం, గ్రామీణాభివద్ధి, గహ నిర్మాణం, మత్స్యశాఖ, ఉద్యానవన కలెక్షన్ సెంటర్, తదితర ప్రభుత్వ కార్యాలయాల తలుపులు కూడా ఆగస్టు15వ తేదీ నాడు తీయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ జెండాను కూడా ఆవిష్కరించలేదు. దీనిపై మండల స్థాయి అధికారులను ఈ విషయమై వివరణ కోరగా జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమాలకు హాజరు కావాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాము ఒంగోలు వెళ్ళామని అధికారులు చెప్పడం గమనార్హం.

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు

ప్రజాశక్తి-కనిగిరి

విద్యుత్ కాంట్రాక్ట్, డైలీవేజ్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించటంతో పాటు వారిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులు జేఏసిగా నిర్వహిస్తున్న పోరాటానికి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి రవీంద్ర, ఎస్‌కె ఖాదర్‌వలి, సిహెచ్ ప్రసాద్, యు పిచ్చయ్య, వెంకటమ్మ, రత్తమ్మ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న తహశీల్దార్ మురళి

ఒంగోలు తహశీల్దార్‌కు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విధుల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన ఒంగోలు తహశీల్దార్ పి.మురళికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున, కలెక్టర్ దినేష్ కుమార్ మంగళవారం ఉత్తమ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మురళిని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఒంగోలు మండల పరిధిలోని విఆర్‌ఒలు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

'వచ్చే ఎన్నికల్లో టీడీపీదే గెలుపు'

ప్రజాశక్తి - గిద్దలూరు

రాబోవు ఎన్నికలలో కూడా టీడీపీదే గెలుపు అని మాజీ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో అర్ధవీడు మండలం దొనకొండ ఉప ఎన్నికలలో సర్పంచ్‌గా ఏకగ్రీవంగా గెలుపొందిన టీడీపీ నాయకురాలు సిరివెళ్ల ఎస్తేరు రాణి, టీడీపీ సీనియర్ నాయకులు బండి నారాయణ రెడ్డి మంగళవారం నియోజకవర్గ ఇంచార్జి ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

జిల్లా ఉత్తమ సర్పంచిగా తాటిపర్తి వనజ

ప్రజాశక్తి -శింగరాయకొండ



ఇన్‌ఛార్జి మంత్రి ద్వారా అవార్డు అందుకుంటున్న తాటిపర్తి వనజ

సింగరాయకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటిపర్తి వనజ జిల్లా ఉత్తమ సర్పంచిగా అవార్డుకు ఎంపికయ్యారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో గ్రామ పంచాయతీ రూరల్ డెవలప్మెంట్‌లో ఉత్తమ సర్పంచ్‌గా తాటిపర్తి వజనకి ప్రశంసా పత్రాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి మేరుగ నాగార్జున అందచేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ మల్లికాగర్గ్, డీపీవో నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ సిఎంగా జగనే..: బుర్రా

ప్రజాశక్తి- వెలిగండ్ల: జగనన్న మరలా సీఎంగా కొనసాగే విధంగా ప్రజలు దీవించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గన్నవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

వీరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

ప్రజాశక్తి - టంగుటూరు

ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం అని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల వద్ద అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందిస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ బ్రాహ్మణకాక లావణ్యను ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, ఎంపీడీఓ పి రత్నజ్యోతి, తదితరులు సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, ఎంపీడీఓ పి రత్నజ్యోతి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఎస్ ప్రసాద్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి వందన కార్యక్రమం నిర్వహించారు. టంగుటూరు పరిధిలోని ఓ కీలకమైన కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ఐ షేక్ ఖాదర్ బాషాకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ జారీచేసిన ప్రశంసా పత్రం, మెడల్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఎస్పీ మలిక గర్గ్ తదితరులు సేవా పురస్కారాన్ని అందజేసి అభినందించారు.

పాఠశాల బస్సు బోల్తా

20 మంది విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి,,(అమర్తలూరు)

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకొని సంతోషంగా ఇళ్లకు బయలుదేరిన విద్యార్థులు స్కూల్ బస్సు ఓవర్ టెక్ చేయడంతో ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి బోల్తా పడడంతో 20 మంది విద్యార్థులు గాయాల పాలైన సంఘటన మంగళవారం అమర్తలూరు మండల పరిధిలో జరిగింది. అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన స్కేర్డ్ హార్ట్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు మంగళవారం తమ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మొత్తం 45 మంది విద్యార్థులు తిరిగి ఇళ్లకు బయలుదేరగా కూచిపూడి- పెదపూడి గ్రామాల మధ్య అదే పాఠశాలకు చెందిన మరొక బస్సును ఓవర్ టేక్ చేయబోయిన బస్సు



గాయపడిన విద్యార్థులను పరామర్శిస్తున్న రేపల్లె ఆర్ డి ఓ జే. పార్థసారది

డ్రైవర్ ఎదురుగా ఆర్టీసీ బస్సు రావడంతో వెంటనే పక్కకు తిప్పడంతో సమీపంలోని పొలాల్లోకి వెళ్లి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మొత్తం 20 మంది విద్యార్థులకు గాయాలవగా, వెంటనే తెనాలిలోని హెల్త్ హాస్పిటల్‌కు తరలించి చిన్నారులకు వైద్య పరీక్షలు పాఠశాల యాజమాన్యం నిర్వహించింది. ఒక చిన్నారి తలకు దెబ్బ తగలడంతో స్కానింగ్ తీయించి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

ఆర్డిఓ, అధికారుల పరామర్శ :

స్కూల్ బస్సు బోల్తా పడటంతో వెంటనే స్పందించిన అధికారులు వెంటనే తెనాలి హెల్త్ హాస్పిటల్‌కు చేరుకొని విద్యార్థులకు వైద్య పరీక్షలు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. రేపల్లె ఆర్డిఓ జె పార్థసారథి హాస్పిటల్‌కు చేరుకొని ప్రమాద సంఘటన వైద్య సదుపాయాల గురించి విద్యార్థులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సక్రమంగా వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

ఊరూవాడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- కనిగిరి : కనిగిరి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రివర్ణపతకాలు రెపరెపలాడాయి. పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరనసింహారెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి జెండా ఎగురవేశారు. టిడిపి శ్రేణులు సంభరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే బుర్రా మదుసూదన్‌యాదవ్ పట్టణంలోని పలుచోట్ల జెండా ఎగురవేసి ప్రసంగించారు. ఫెన్సనర్స్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరుగగా సిఐటియు జిల్లా నాయకులు పివిశేషయ్య, డాక్టర్ సి హెచ్ గురుబ్రహ్మంలు పాల్గొని మాట్లాడారు. ఐకిడ్స్‌పాఠశాలలో చిన్నారులు డైరక్టర్ ఎస్‌కె రజియా, ప్రిన్సిపాల్ షరీఫ్ ఆధ్వర్యంలో వివిధ



కనిగిరిలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

వేషదారణలో అలరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఏపి మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపల్ వివి రమణయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ గోపిశెట్టి బాలచెన్నారావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలతో అలరించారు. మండలంలోని ఏరువారిపల్లిలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, సర్పంచ్ డి వెంకటయ్యలు వేడుకల్లో పాల్గొని విద్యార్దులనుద్దేశించి మాట్లాడారు. జమ్మలమడకలో సర్పంచ్ పాశం కొండయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ ఎం నరసింహులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్దులకు బహుమతులు పంపిణీచేశారు. కనిగిరి జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి కె భరత్‌చంద్ర జెండాను ఎగురవేసి ప్రసంగించారు. **తర్లుపాడు :** తర్లుపాడు గ్రామ చరిత్రలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధిన విద్యార్దులు అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 300 అడుగుల త్రివర్ణ పతాకంతో పుర వీధుల్లో ర్యాలీ



హనుమంతునిపాడులో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పాల్గొన్నారు.

కురిచేడు : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తహశీల్దారు కార్యాలయం వద్ద జాతీయ జెండాను తహశీల్దారు జ్వాల నరసింహం ఎగురవేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం కోటేశ్వరమ్మ ఎగురవేశారు.

ముండ్లమూరు : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి సుంకర సునీత జాతీయ జెండా ఎగురవేశారు. తాహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ నయీమ్ అహ్మద్ ,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై యు వెంకటకృష్ణయ్య, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ యాస్మిన్, ప్రభుత్వ పాఠశాల వద్ద,



వెలిగండ్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎస్ఎంసి చైర్మన్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

వెలిగండ్ల : మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ నాగార్జునరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ దాస్ ప్రసాద్, జెడ్పిటిసి కార్యాలయంలో జడ్పిటిసి కొండగ తిరుపతి రెడ్డి, పోలీస్ స్టేషన్, ఐసిడిఎస్ కార్యాలయం, హౌసింగ్ బోర్డ్, వ్యవసాయ శాఖ కార్యాలయం మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జెండాను ఎగరవేశారు.

హనుమంతునిపాడు : హనుమంతులపాడు మండల అభివద్ధి వారి కార్యాలయంలో, ప్రభుత్వ హైస్కూల్లో సచివాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



టంగుటూరులో వెయ్యి అడుగుల జాతీయ జెండాతో

జాతీయ జెండాను ఎంపీపీ గాయం సావిత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల అభివద్ధి అధికారి జివి కష్ణారావు, సర్పంచి కత్తి రాజారావు, ఆదినారాయణ రెడ్డి, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

కొనకనమిట్ల : మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మురళీకష్ణ, తాసిల్దార్ కార్యాలయం వద్ద డిటి సాధిదా, ఎంఈఓ కార్యాలయంలో ఎస్ కే దాంగే షరీఫ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కే సురేఖ, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ అశోక్ జెండాలను ఆవిష్కరించారు.

టంగుటూరు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేస్ కళాశాల విద్యార్థులు జాతీయ రహదారిపై ప్రదర్శించిన వెయ్యి అడుగుల జాతీయ జెండా ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, ఏఓ ఎం రమణబాబు, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ ఆర్ వీరాంజనేయులు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి కోటిరెడ్డి, ప్లేస్ మెంట్స్ డీన్ కె రూప అక్కేష్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

శింగరాయకొండ : మండలంలో మంగళవారం నాడు ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలికివాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొండేపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోకబాబు జాతీయ జెండాను ఎగరవేసి. అక్కడ భారీ జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. గీతం హైస్కూల్లో వైసీపీ రాష్ట్ర నాయకులు తాటిపర్తి చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కొండేపి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ గోగినేని శారద జాతీయ జెండాను ఎగర వేశారు. తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ సి హెచ్ ఉష, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కట్టా శోభారాణి, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ బి శివ నారాయణ, శ్రీనివాసరావు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ చైతన్య కష్ణ, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, సర్పంచ్



శింగరాయకొండలో జాతీయ జెండా ర్యాలీ

తాటి పర్తి వనజ, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ దాచేపల్లి రంగనాథ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై టి శ్రీరామ్, సెబ్ కార్యాలయంలో ఎస్సై దయాకర్, జాతీయ జెండాలను ఎగురవేశారు.



బాధితురాలను పరామర్శిస్తున్న ట్రైనింగ్ ఎస్‌పి అంకిత సురాణా, డిఎస్‌పి అశోక్‌వర్ధన్‌రెడ్డి

దళిత మహిళ పై దాడి .... హత్యాయత్నం కేసు నమోదు

ముద్దాయిలు అరెస్టు

ప్రజాశక్తి-దరిశి

మండలంలోని బొట్లపాలెం గ్రామంలో సోమవారం రాత్రి దళిత మహిళపై అగ్ర కులాల వారు దాడి చేసిన సందర్భంగా వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వారిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు డిఎస్‌పి అశోక్‌వర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత మార్చిలో బొట్లపాలెం గ్రామంలో గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి కుమార్తె చదువుకుంటూ అదే గ్రామ దళిత కులానికి చెందిన సాయిరామ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఆ గ్రామంలో తనకు పరువు పోయిందని బ్రహ్మారెడ్డి భార్య పుల్లమ్మలు సాయిరామ్ తల్లి, సోదరిని గతంలో కూడా తిట్టి కొట్టినట్లు కేసు నమోదు అయినట్లు డిఎస్‌పి తెలిపారు. సోమవారం రాత్రి 12 గంటల సమయంలో పల్లెలో ఇంటి వద్ద కొళాయి వద్ద నీళ్లు పట్టుకుంటున్న సాయిరామ్ తల్లి భార్గవి, సోదరి మౌనికను బ్రహ్మారెడ్డి, పుల్లమ్మలు కళ్లలో కారం చల్లి కొట్టుకుంటూ తన కుమార్తె ఆచూకి తెలపాలని కత్తితో దాడి చేసి ఇద్దరును తాళ్లతో కట్టి పడివేసి కులం పేరుతో దూషించి వారిని చంపుతామని బెదిరించినట్లు డిఎస్‌పి తెలిపారు. ఎస్‌పి మల్లికాగార్గ్ ఆదేశాల మేరకు ట్రైనింగ్ ఎస్‌పి అంకిత సురానా దరిశి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి బాధితులను పరామర్శించారు. దాడి చేసినవారిని కఠినంగా శిక్షిస్తామని ఎస్‌పికి, డిఎస్‌పి తెలిపారు.

తప్పిన పెద్ద ప్రమాదం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక శిద్దావారి పెట్రోలు బంకు సెంటర్‌లో ఒంగోలు-కర్నూలురోడ్డుపై లారీ నుంచి గ్రానైట్ శ్లాబ్ జారి పడింది. ప్రమాదంలో బండ కారు డోరు అంచుపై రాసుకుంటూ పడడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే మంగళవారం మధ్యాహ్నం 1గంట సమయంలో గ్రానైట్ బండలతో వెళ్తున్న లారీ నుంచి రాయి జారి కారుపై పడింది. ఆ సమయంలో రాయి కారు ముందు డోరు అంచును రుద్దుకూంటూ కింద పడింది. అలా కాకుండా కారుపై పడితే చాలా పెద్ద ప్రమాదం సంభవించి ఉండేది. స్థానికులు వెంటనే స్పందించి, ఎక్స్‌కార్టుతో రాయిని ప్రక్కకు తరలించడంతో ప్రమాదం తప్పినట్లయింది.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని మూగచింత గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి ఆరుగురు జూదరులను అరెస్టు చేసినట్లు కొండపి సిఐ పాండురంగారావు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.16190 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వైవి. రమణయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు గ్రామంలోని చిలకలేరు వాగుపై నిర్మించిన తారకరామ ఎత్తిపోతల పథకం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పగులకొట్టిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనలో ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న 325లీటర్ల ఆయిల్‌ను, 150 కేజీల రాగితీగను తీసుకెళ్లారని రైతులు శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, బేతపూడి లింగారావు తెలియజేశారు. వీటి విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని వారు తెలిపారు.



దిశ యాప్‌పై డెమో ప్రదర్శిస్తున్న పోలీసులు

ఆకట్టుకున్న 'దిశ యాప్' డెమో

బాపట్ల జిల్లా : స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ప్రదర్శించిన "దిశ యాప్" డెమో అందరిని ఆకట్టుకుంది. ఏదైనా ఆపద ఎదురైనప్పుడు దిశ యాప్ ఎలా ఉపయో గించాలి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులను ఏవిధంగా రక్షిస్తారనే విషయాన్ని డెమో ద్వారా వివరించారు. సేవలకు గుర్తుగా 12మంది జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పతకాలను ప్రకటించింది. జిల్లా ఎస్‌బి ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్ సేవలకు గుర్తుగా మహోన్నత సేవా పతకం, సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లుకి పోలీస్ యాంత్రిక్ సేవ పతకం ప్రకటించారు. 7గురు పోలీస్ సిబ్బందికి సేవా పతకాలు, ముగ్గురికి డిజిపి కమెండేషన్‌లు పొందారు. వీరికి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా పతకాలను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 39మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రసంగిస్తున్న సమయంలో ఎదురుగా మార్చ్‌ఫాస్టు విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ఒకరు ఎండలో చాలా సేపు నిలబడిఉండి కళ్ళుతిరిగి పడిపోయాడు. వైద్యఆరోగ్య సిబ్బంది వెంటనే వైద్యసేవలు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలకు తక్కువ సమయం ఇవ్వడంతో నిరుత్సాహానికి గురయ్యారు.

అధికారులదే బాధ్యత కలెక్టర్ : సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ చేరవేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ పై జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఆయన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ కె లక్ష్మి శివ జ్యోతి పాల్గొన్నారు.



వేటపాలెంలో పాల్గొన్న వైసిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్

వేడుకల్లో వైసిపి ఇన్‌ఛార్జి వెంకటేష్

వేటపాలెం : మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో చీరాల వైసిపి ఇన్‌ఛార్జీ కరణం వెంకటేష్‌బాబు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండా ఆవిష్కరింపజేశారు. తహాశీల్దార్ అశోక వర్ధన్, యంపిడిఓ కె నేతాజి, సూపరెంటెంట్ ఎంవిఎస్ శర్మ, యుడిసి జయరాజ్, ఎంఇఒలు ఎంవి సుబ్బయ్య, పురుషోత్తం, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, నాయకులు పల్లపోలు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ దంతం వెంకటసుబ్బారావు, మాజీ సర్పంచ్‌లు లేళ్ళ శ్రీధర్, బట్టా అనంతలక్ష్మీ పాల్గొన్నారు. పిహెచ్‌సిలో డాక్టర్ కె బాలరాజు, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ ఏగ్రేస్, చీరాల ఏపి టిడబ్లుఆర్‌యస్ బాయ్స్ హెచ్‌యం శ్రీనివాసరావు, సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు, ఆల్టాస్ స్కూల్లో రిటైర్డ్ జడ్జి త్రిబుల్ ఎక్స్ రాజు, వేటపాలెం ఐసిడియస్ ప్రాజెక్ట్‌లో ఏసిడిపిఒ సుచిత్ర, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ జి సురేష్, వేటపాలెం పంచాయతీలో ఇఒఆర్‌డి సజ్జా శ్రీలక్ష్మీ, దేశాయిపేట పంచాయతీలో ఎం శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

ఏగరని జెండా : విద్యాశాఖ కార్యాలయంలో ఇద్దరు యంఇఒలు ఉండి జెండా ఆవిష్కరించలేదు. భవిత కేంద్రం, యుబిఐ, యస్‌బిఐ బ్రాంచిలు, వ్యవసాయాధికారి, హౌసింగ్ ఆఫీసుల్లో, స్థానిక రేల్వే స్టేషన్‌లో జాతీయ జెండా రెపరెపలు కనిపించలేదు.

జిల్లా పురోభివృద్ధికి ఐక్యంగా కృషి

బాపట్ల ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పురోభివద్ధిలో పయనిస్తున్న జిల్లాను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం, ప్రజలు ఐక్యంగా కషి చేయాలని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం పోలీస్ కవాతు మైదానంలో ఉత్సాహబరిత వాతావరణంలో కన్నుల పండుగలా జరిగాయి. మంత్రి కొట్టు సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పుష్పమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనమెక్కి ప్రజలకు అభివాదం చేశారు. చిన్నారులను ఆశీర్వదిస్తూ, ముస్తాబు చేసిన ప్రాంగణాన్ని, పోలీసు కవాతును మంత్రి తిలకించారు. ఆ వాహనంలో ఆయనతో పాటు కలెక్టర్ పి రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ ఉన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులైన మరుప్రోలు వెంకటేశ్వరమ్మ, యారం అన్నమ్మలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువలు కప్పి సన్మానించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా యుద్ధ వితంతువులు, అమరవీరుల కుటుంబాలలోని 18మందికి 300చదరపు గజాల చొప్పున ఇంటి స్థలాలను పంపిణీ చేశారు.

వైభవంగా జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో జిల్లాలో చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేలా శకటాల ప్రదర్శనను అధికారులు నిర్వహించారు. వేడుకల ప్రాంగణంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. రంగురంగుల వస్త్రాలు, వివిధ వేషధారణలతో చిన్నారులు చేసిన నత్యాలు ప్రజలకు కనువిందు చేశాయి. మువ్వెన్నల జెండాలను చేతబూని చిన్నారులు చేసిన వివిధ ప్రదర్శనలు అబ్బురపరచాయి. జాతీయ పండుగలో చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో పోలీసు కవాతుతో మైదానం మార్మోగింది. అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో ఉపముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ, ఉద్యానవన, ఏపిఎమ్ఐపి శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటానికి జిల్లా ఇన్చార్జి మంత్రి ప్రథమ బహుమతిని ప్రకటించగా, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థకు ద్వితీయ బహుమతి, గహనిర్మాణ శాఖకు తతీయ బహుమతిని అందజేశారు. నర్సాయపాలెం ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల నత్యానికి ప్రథమ బహుమతి, చింతాయపాలెం జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులకు ద్వితీయ, కూచిపూడి నత్యం చేసిన తన్మయికి తతీయ బహుమతులను అందజేశారు.

జిల్లా నూతనంగా ఏర్పడినప్పటికి అభివద్ధిలో ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం అమలులో బాపట్ల జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు. 477 సచివాలయాల పరిధిలో గ్రామసభలు నిర్వహించి 4,76,819 మందికి ధవీకరణ పత్రాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సేవలను అత్యధికంగా అందించి రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా నాల్గవ స్థానం పొందిందన్నారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో బాపట్ల జిల్లా లక్ష్యాలు చేరుకోవడంలో యంత్రాంగం కషిని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల గహాల నిర్మాణాలు పూర్తిచేయాలని లక్ష్యం కాగా 11,613 గహాలు బాపట్లలో పూర్తి చేసి రెండవ స్థానం సొంతం చేసుకుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కింద 1.63 లక్షల కుటుంబాలలోని 2.82 మంది వేతన దారులకు ఉపాధి కల్పించామన్నారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా ఒకేరోజు రెండు లక్షలు మొక్కలు నాటి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందడం సంతోషదాయకమన్నారు. జిల్లా మరింత అభివద్ధి చెందడానికి యంత్రాంగం చేస్తున్న కషిని అభినందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీల పనితీరును ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, మాజీ ఉప సభాపతి, ఎమ్మెల్యే కోన రఘుపతి, జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఏఎస్‌పి పి మహేష్, బుడా ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.



ప్రశంసా మెడల్ అందజేస్తున్న డిప్యూటి సిఎం సత్యనారాయణ

ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారాలు అందజేత



బాపట్ల ఆర్డిఓ గంధం రవీంద్ర, ట్రెజరీ అధికారి ఆర్. శివకామేశ్వరి, బాపట్ల డివిజనల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ సిహెచ్ సువార్త, డిఆర్‌డిఎ పిడి బి అర్జునరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శారదామణి, చందోలు పోలీస్ స్టేషన్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, ఇతర అధికారులు



ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, కలెక్టర్ రంజిత్‌బాషా చేతుల మీదుగా ఇంటి నివేశన స్థలాలను అందుకున్న, యుద్ధ వితంతువులు, అమరవీరుల కుటుంబాలలోని సభ్యులు

ఏలూరి క్యాంపు కార్యాలయంలో వేడుకలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపి కార్యాలయంలో స్వాతంత్య దినోత్సవ వేడుకలు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

బల్లికురవ రూరల్ : ఎండిఓ కృష్ణ, తహసిల్దార్ రవిబాబు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఎస్‌ఐ వేమన జాతీయ జెండాలు ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు.

కారంచేడు : తాసిల్దార్ ఎస్ వెంకటరత్నం, ఎంపీడీవో కార్యాలయంలో జడ్పిటిసి యార్లగడ్డ రజిని శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి అయినంపూడి వనజా, ఎంపీడీవో విజయలక్ష్మి, ఈఓఆర్డి ఆర్ రమేష్ బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు.

సంతమాగులూరు : ఇన్ చార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా పంచాయతీరాజ్ ఏఇ ఏవీఎస్ బాల కుమార్, డిటి జి రాఘవరావు, తహసిల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ కిషోర్, ఎన్ ఎస్ పి లస్కర్ కే దానయ్య, సంతమాగులూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్ వాడి కార్యకర్త పి నిర్మలాదేవి అవార్డులు అందుకున్నారు.

మణిపూర్‌లో హింసను అరికట్టాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి మద్దిపాడు

మణిపూర్‌లో జరుగుతున్న హింసను అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బసవన్నపాలెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కుంగాల చిన్న అధ్యక్షత వహించారు. వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాదులు గిరిజన, క్రైస్తవులపై దాడులు చేస్తూ మారణ హోమం సష్టిస్తున్నారన్నారు. దీన్ని మానవతావాదులు ఖండించాలన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం, అత్యాచారాలు చేయటం దారుణమన్నారు.



మాట్లాడుతున్న కంకణాల అంజనేయులు

గత కొన్ని రోజులుగా అల్లరులు జరుగుతున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, అధికారులు ఎవరూ నోరు మెదపడం లేదన్నారు. కనీసం చర్యలు తీసుకునేందుకు కూడా ముందుకు రావడం లేదన్నారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినట్లు తెలిపారు. ఆదాని, అంబానీలకు సంపదను దోచిపెట్టడానికి మోడీ కుట్ర పన్నుతున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉబ్బా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. తొలుత సంఘ నాయకులు గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు బందెల కోటేశ్వరరావు,గూడపాటి ప్రతాప్, సాతులూరు వెంకటేశ్వర్లు, బందెల రామయ్య, బోయిడి సింగయ్య, గూడపాటి రాజా, మరియమ్మ, బంజల మరియమ్మ, బందెల మరియమ్మ పాల్గొన్నారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఆత్మా పీడీ అన్నపూర్ణ

పీడీ అన్నపూర్ణకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

విధుల్లో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గానూ ఆత్మా పీడీ, జిల్లా వనరుల కేంద్రం హెడ్ కె. అన్నపూర్ణకు ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఉత్తమఅవార్డు అందజేశారు. ఒంగోలులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అన్నపూర్ణ మంగళవారం ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణను కార్యాలయ సిబ్బంది అభినందించారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎఒ వెంకట శేషమ్మ

ఎఒ వెంకటశేషమ్మకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

విధుల్లో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గానూ జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వీరగంధం వెంకట శేషమ్మకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఉత్తమ అవార్డు అందజేశారు. ఒంగోలులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వెంకటశేషమ్మ మంగళవారం ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకట శేషమ్మను జిల్లా వనరుల కేంద్రం కార్యాలయ సిబ్బంది అభినందించారు.

అధికారులకు ఉత్తమ అవార్డులు

పొదిలి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలువురు అధికారులు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. ఎంపిడి శ్రీకష్ణ, ఇఒఆర్‌డి రాజశేఖర్, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ నాగూర్ వలి, సిఐ రాఘవేంద్ర, హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, బాల భవిత కేంద్రం వైద్యుడు డాక్టర్ స్వర్ణ ప్రీతంకష్ణ జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

మండల మహాసభను జయప్రదం చేయాలి

గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు

ప్రజాశక్తి-చీమకుర్తి

గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం మండల మహాసభ చీమకుర్తిలో బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు తెలిపారు. మహాసభను జయప్రదం చేయాలని మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ గత వారం రోజులుగా మండలంలోని తొర్రగుడిపాడు, ఎర్రగుడిపాడు, నాయుడు పాలెం, అగ్రహారం, రావిపాడు, గాడిపర్తివారిపాలెం, నిప్పట్లపాడు, దేవరపాలెం, పల్లామల్లి గ్రామాల్లోని గొర్రెలు, మేకల పెంపకందారులతో కలిసి కరపత్ర ప్రచారం, గ్రూప్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు వైద్యం, మందులు, తాగునీరు, టీకాలు సమస్యలతో పెంపకందారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెంపకందారులు ఎదుర్కొం టున్న సమస్యలను చర్చించి, వారిని చైతన్యవంతులుగా చేయడానికి ,ప్రభుత్వంపై



పెంపకందారులతో మాట్లాడుతున్న తిరుపతిరావు

ఒత్తిడి తేవడానికి మహాసభలు వేదిక కానున్నాయన్నారు. మండల పరిధిలోని గొర్రెల,మేకల పెంపకందారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తాళ్ళూరి శ్రీనివాసరావు, టి.రామస్వామి, పి.వెంకటరావు, నుగ్గుశ్రీను, పి.ఆంజనేయులు,కె. చిన్నపురెడ్డి పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న సుబ్బారావు

సుబ్బారావుకు ఉత్తమ అవార్డు

మద్దిపాడు : మద్దిపాడు మండల పరిషత్ కార్యాయలంలో పరిపాలనా అధికారిగా పనిచేస్తున్న సిహెచ్‌వి .సుబ్బారావు ఉత్తమ పరిపాలనా అధికారిగా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

తాళ్లూరు ఎస్ఐకు ఉత్తమ అవార్డు

దర్శి : తాళ్లూరు ఎస్ఐ ప్రేమ్‌కుమార్ యాంత్రిక సేవా పతాకాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాగార్జున, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్‌పి మల్లిక గర్గ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఒంగోలులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రేమ్ కుమార్ పతకాన్ని అందుకున్నారు. దర్శి సచివాలయం-1లో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొండలరావు ఉత్తమ అవార్డును అందుకున్నారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ చేతుల మీదుగా కొండలరావు అవార్డు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న ఎస్ఐ



సిఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డిఎస్‌పి

మార్కాపురం డిస్‌పికి ఉత్తమ అవార్డు

మార్కాపురం : పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన మార్కాపురం డిఎస్‌పి జి.వీరరాఘవరెడ్డి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మార్కాపురం సిఐ ఎం.భీమానాయక్ ఒంగోలు నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్‌పి మల్లిక గర్గ్ సమక్షంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మార్కాపురం సబ్ కల్టెర్ సేతు మాధవన్, డిప్యూటీ డిఎం అండ్‌హెచ్ఒ డాక్టర్ కె.రాహుల్ మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

తహశీల్దారుకు వినతి

సిఎస్ పురంరూరల్ : ఆక్రమణకు గురైన పశువుల మేత బీడు భూమిని కాపాడాలని కోరుతూ దర్శిగుంట్ల గ్రామస్తులు తహశీల్దారు నాగుల్ మీరాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాలుగుళ్ల రఘురామి రెడ్డి, ఇర్ల వెంకట కొండయ్య, పి.నాగయ్య, పి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమీపంలోని 199/1 సర్వే నెంబర్‌లో 243 ఎకరాల పశువుల మేత బీడు భూమి ఉన్నట్లు తెలిపారు. అయితే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చర్చి నిర్మాణం పేరుతో ఆ భూమి కొంత భాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న ఎంపిడిఒ కవితా చౌదరి

రాచర్ల ఎంపిడిఒకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-రాచర్ల

విధుల్లో ఉత్తమ పనితీరు కనబరి చినందుకు గానూ రాచర్ల ఎంపిడిఒ కవితాచౌదరికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున, కలెక్టర్ దినేష్‌కుమార్ ఉత్తమ అవార్డు అందజేశారు. ఒంగోలులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కవితాచౌదరి మంగళవారం ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కవితాచౌదరిని ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది అభినందించారు.




అవార్డు అందుకుంటున్న విఆర్ఒ రంగయ్య

ఉత్తమ విఆర్‌ఒగా రంగయ్య

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు పట్టణంలోని కోటగడ్డ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న విఆర్ఒ వైపి.రంగయ్య ఉత్తమ విఆర్‌ఒగా ఎంపికయ్యాడు. స్వాతంత్ర్య దినోత్సవంగా ఒంగోలులో నిర్వహించిన కార్యక్ర మంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా రంగయ్య ఉత్తమ అవార్డును అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న ఎంపిడిఒ ఈశ్వరమ్మ

ఉత్తమ ఎంపిడిఒగా ఈశ్వరమ్మ

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సిఎస్‌పురం ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ ఉత్తమ ఎంపిడిఒగా ఎంపికయ్యారు. ఒంగోలులో నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాగార్జున, కలెక్టర్ దినేష్ కుమార్, ఎంపీ మాగుంట, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని చేతుల మీదుగా ఈశ్వరమ్మ ఉత్తమ అవార్డును అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి

వెంకటేశ్వరరెడ్డికి ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డి.వెంకటేశ్వరరెడ్డి ఉత్తమ అధికారిగా ఎంపికయ్యాడు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒంగోలు లోని పోలీసు గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా వెంకటేశ్వరరెడ్డి అవార్డు అందుకున్నారు.

గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలు



అవార్డు అందుకుంటున్న తహశీల్దార్ కిరణ్

ఉత్తమ తహశీల్దారుగా కిరణ్

త్రిపురాంతకం : తహశీల్దారు కిరణ్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఒంగోలు నిర్వహించిన కార్యక్రమంలో కిరణ్ ఈ అవార్డును అందుకున్నారు. త్రిపురాంతకం సిఐ పని బి. పాపారావు కూడా ఉత్తమ అవార్డును అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న కార్యదర్శి మోహన్‌రావు

ఉత్తమ కార్యదర్శిగా మోహన్‌రావు

పెద్దదోర్నాల : పెద్దదోర్నాల పంచాయతీ కార్యదర్శిగా ఎస్. మోహన్‌రావు అవార్డుకు ఎంపికయ్యారు. ఒంగోలులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. నల్లగుంట్ల పంచాయతీ కార్యదర్శిగా కె. రంగయ్య కూడా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

చీమకుర్తి : ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేసి, దాని అమలు కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ముఠా వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ వివిధ రంగాలలో పనిచేస్తున్న ముఠా కార్మికులకు పనిభద్రత, గుర్తింపు కార్డులు,పిఎఫ్ సౌకర్యం, ఇఎస్ఐ, ప్రమాదబీమా, పెన్షను పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హనుమాన్, వెంకయ్య, బ్రహ్మయ్య, రాంబాబు, గంగాధర్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆ సేవలు మరువలేనివి

బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి


ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మానసిక వికలాంగులు, చిన్నారులకు అందించే సేవలు మరువలేనివని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా పేర్నమిట్టలోని శారా కవటెంట్ హోంలో కేర్ లెవర్స్ గ్రాడ్యుయేషన్ వేడుక నిర్వహించారు. శారా కవనెంట్ హోంలో చిన్నప్పటి నుంచి ఆశ్రయం పొంది, చదువుకొని 18ఏళ్లు నిండిన తరువాత వివిధ ప్రదేశాలలో స్వయం ఉపాధి పొందుతున్న బాస్కర్, నవీన్ అనే యువకులకు వీడ్కోలు పలికారు. వారికి 18ఏళ్లు నిండినందున వారి సంరక్షణ బాధ్యతను ఒంగోలులోని సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్టు నిర్వాహకులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఐసిఎం ప్రెసిడెంట్ రెబ్బవరపు జెస్సీపాల్, బాలల హక్కుల పరిరక్షణ సభ్యురాలు పద్మావతి, సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ వేము రామాంజనేయులు, సభ్యురాలు దేట నీలిమా వంశీ, ఐసిఎం హోప్ ప్రాజెక్టు మేనేజర్ కోడవకంటి జోనతాన్, సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్టు ఛైర్మన్ సయ్యద్ షహనాజ్, సలహాదారు మారెళ్ల సుబ్బారావు టి.హేనా పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎం. చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి జెండాను ఎగురవేశారు. గాంధీ పార్కులో శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలు వేసి జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ జెండా ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం, ప్రెస్‌క్లబ్ వద్ద సబ్ కలెక్టర్ సేతు మాధవన్ జెండా ఎగురవేశారు. కోర్టు ప్రాంగణంలో ఆరవ అదనపు జిల్లా జడ్జి టి.రాజా వెంకటాద్రి జాతీయ జెండాను ఎగురవేశారు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ఛైర్మన్ అన్నా కృష్ణ చైతన్య, ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో ఛైర్మన్ వెన్నా హనుమారెడ్డి, ఎ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఛైర్మన్ మీర్జా షంషీర్‌అలీబేగ్, జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో డైరెక్టర్ ఆదిమూలపు విశాల్, ఎస్‌ఎస్ వ్యవసాయ కళాశాలలో ఛైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి, రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ నందు ఛైర్మన్ వెన్నా పోలిరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. శ్రీసాధన జూనియర్ కాలేజీ, శ్రీసాధన డిగ్రీ కళాశాల, శ్రీ రెడ్డి మహిళా కాలేజిలో, సిద్ధార్థ జూనియర్ కాలేజీ, జార్జి ఫార్మసీ కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **దర్శి:** ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తహశీల్దారు కార్యాలయం, ఆదర్శ పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం దాతల సహకారంతో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో డిటీ రవిశంకర్, ఎంపిపి గోళ్లపాటి సుధారాణి, వైసిపి మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, తూర్పువెంకటాపురం సొసైటీ ఛైర్మన్ మరియు జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి బత్తినేని వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, బుజ్జి, యర్రయ్య, ప్రిన్సిపల్ హసీనాభాను పాల్గొన్నారు. కోర్టు ప్రాంగంలో జడ్జిలు జివిఎల్.ప్రసాద్, జివిఎల్. సరస్వతి, సిఐ కార్యాలయం వద్ద సిఐ రామకోటయ్య, నగరపంచాయతీ కార్యాలయం వద్ద ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, ఎంపిడిఒ కార్యాలయంలో గోళ్లపాటి సుధారాణి జెండా ఎగరవేశారు. **చీమకుర్తి :** స్వాతంత్ర్య దిన్సోత్సవం సందర్భంగా బూచేపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి జెండాను ఆవిష్కరించారు.. మున్సిపల్ కార్యాలయం వద్ద ఛైర్మన్ చల్లా అంకులు జెండాను ఆవిష్కరించారు. గుడిపూడివారి పాలెం ప్రభుత్వ పాఠ శాలలో గుడిపూడిభావన జ్ఞాపకార్థం గుడిపూడి వెంకటరావు విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. పాటిమీదపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మామిడి హైమావతి నోటు పుస్తకాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిటిసి కూడల అంజలి మాలకొండయ్య, సర్పంచి కరుణప్రియసంతోష్, ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె.శిలార్ పాల్గొన్నారు. జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్,లయన్స్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు చలువాది బదరీ నారాయణ, చలువాది రమేష్ పాల్గొన్నారు. **అర్ధవీడు :** తహశీల్దారు పదాల ఉమారాణి జెండా విష్కరించారు. అర్ధవీడు సచివాలయం వద్ద సర్పంచి మునగాల వసంతమ్మ, రైతు భరోసా కేంద్రం వద్ద ఎఒ మహమ్మద్ జెండా ఆవిష్కరించారు. **సిఎస్ పురంరూరల్ :** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి వెంకటేశ్వర్లు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు నాగుల మీరా, వైద్యశాల వద్ద డాక్టర్ మురళి జెండా ఆవిష్కరించారు. ఆయా



మద్దిపాడులో పుస్తకాలు అందజేస్తున్న అశోక్ బాబు



ఒంగోలు : ప్రజాశక్తి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జెవిఎం ఎంఎల్‌వి. ప్రసాదరావు

కార్యక్రమాల్లో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎంఇఒలు పసాదరావు, కొండారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి నలమలపు అంజమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమణి, తహశీల్దార్ సుజన్ కుమార్ ,ఎంఇఒ రమణయ్య, డిప్యూటీ తహశీల్దారు జయలక్ష్మి, నలమలపు కష్టారెడ్డి, ఎంపిటిసిలు పొద పవన్ ,తాటి అనురాధ, రమ్య పాల్గొన్నారు. ఉప్పుగుండూరులోని పార్కు వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు, జడ్‌పిటిసి యాదల రత్నభారతి, సర్పంచి దేవరకొండ జయమ్మ, ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ యాదల అశోక్, వైసిపి మండల కన్వీనరు పి.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.**పొదిలి :** జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి వి.పల్లవి జెండా ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డి, ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎంఇఒలు ఎం.శ్రీనివాసులురెడ్డి, పేరం నాగలక్ష్మి, నగర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ డానియల్ జోసెఫ్ జెండా ఎగుర వేశారు. **కొండపి:** పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద డిఇ జె.రవిబాబు, ఎఇ ప్రసాదు, ఎంఇఒ-2 రామారావు జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు పి.సింగరావు, మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎంపిడిఒ రమణమూర్తి, వైస్ ఎంపిపిలు ఆర్.రాజు, వేముల ప్రసాదు , జెండాను ఎగరవేశారు. **యర్రగొండపాలెం :** రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు రవీంద్రారెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, ప్రభుత్వ వైద్యశాల వద్ద సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి రామావత్ అరుణాబాయి, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్‌ఆర్ఒ నీలకంఠేశ్వరరెడ్డి జెండాను ఎగురవేశారు. టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు జెండాను ఎగుర వేశారు. **త్రిపురాంతకం :** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **పెద్దదోర్నాల :** మండల పరిషత్ కార్యాల యం వద్ద ఎంపిపి గుమ్మా పద్మజ, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి చిత్తూరి హారిక, ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎంఇఒ మస్తాన్ నాయక్, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు వేణుగోపాల్ జెండాను ఎగురవేశారు. **గిద్దలూరు రూరల్ :** మండల పరిధిలోని ముండ్లపాడు గ్రామంలోనున్న జాకబ్ ఎయిడెడ్ హైస్కూల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 76 అడుగుల పొడవైనా జాతీయ జెండాతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు , హెచ్‌ఎం కంచర్ల నాగరాజు , గిద్దలూరు వాసవీ యూత్ క్లబ్ సూరే నాగేశ్వరావు క్లబ్ రీజనల్ ఛైర్మన్ మాగులూరి శ్రీకాంత్ పాల్గొన్నారు. **కొమరోలు :** మండల పరిధిలోని రాజుపాలెం వద్ద సర్పంచి షేక్ పటేల్ పీరా జాతీయ జెండా ఎగురవేశారు. **గిద్దలూరు :** గిద్దలూరులోని స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జెవి.నారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు. **పామూరు :** సిఐ కార్యాలయం వద్ద సిఐ కె. శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ వద్ద కార్యాలయంలో ఎస్ఐ సురేష్‌యాదవ్ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ పాఠశాల నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రధానోపా ధ్యాయులు రామస్వామి, విద్యాకమిటీ ఛైర్మన్ ఓగూరు



దర్శిలో జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే వేణుగోపాల్

తులసి బహుమతులు అందజేశారు. **పెద్దారవీడు :** రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు కృష్ణారెడ్డి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి బెజవాడ పెద్ద గురవయ్య, ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎంఇఒ శ్రీనివాసులు,గ్రామ సచివాలయంలో సర్పంచి దుగ్గెం చెన్నమ్మ జెండాను ఎగుర వేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఒ జి.నాసర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దారు రాజేష్, పాల్గొన్నారు. **మద్దిపాడు :** చిన్నారులు విద్యార్థి దశ నుంచే దేశభక్తిని అలవరుచుకోవాలని ఎపి ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదల అశోక్ బాబు తెలిపారు. మండల పరిధిలోని రాచవారిపాలెంలో స్వాతంత్ర దినో త్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. తొలుత అంబేద్కర్ నగర్ వాసులు, విద్యార్థులు 130 అడుగుల జాతీయ జెండాతో అశోక్ బాబుకు స్వాగతం పలికారు. అనంతరం అశోక్‌బాబు మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప పేరు తీసుకురావాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగమల్లేశ్వరి, వైస్ సర్పంచి ఎద్దు వెంకట్రావు, విద్యా కమిటీ ఛైర్మన్లు వెంకటేశ్వర్లు, శరత్ బాబు, నాగరాజు సురేష్, నాగేశ్వరరావు, వెంకట్రావు, వినోద్, హరీష్ పాల్గొన్నారు.



కొప్పోలులో విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

విద్యార్థులకు నగదు బహుమతులు

ఒంగోలు సబర్బన్ : ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు గ్రామంలోని భవనం వెంకారెడ్డి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 2023లో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మన్‌హ ఫౌండేషన్ ఫౌండర్ ఎస్‌కె.శ్రీను బాషా, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నల్లూరి వెంకట్రావు ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు. 550 మార్కులు సాధించిన నాగశ్రీకి రూ.6,050, 529 మార్కులు సాత్వికకు రూ.6,029, 510 మార్కులు సాధించిన సాయి అశోక్ రూ. 6,010, 494 మార్కులు సాధించిన యాస్మిన్‌కు రూ.3500 నగదు బహుమతులు, షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్ మన్ హ ఫౌండేషన్ ఫౌండర్ షేక్ శ్రీను బాషా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాగులు అందజేత

కొండపి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొండపి మండలం పెట్లూరు పంచాయతీ పరిధిలోని ఆది ఆంధ్రవాడ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెట్లూరు ఎంపిటిసి ఆరెతోటి కోటిరత్నం చేతుల మీదుగా బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు అందజేశారు. స్పిక్ అండ్ గ్రీన్‌స్టార్ పెర్టిలైజర్స్ సహకారంతో వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్ ఆఫీసర్ పి.మస్తాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, వివిఎ పద్మ, శ్రీనివాస పెర్టిలైజర్సు ఎరువుల దుకాణం యజమాని చెంచురామయ్య, స్పిక్ అండ్ గ్రీన్‌స్టార్ పెర్టిలైజర్స్ కంపెనీ జూనియర్ సేల్ ఆఫీసర్ వరికూటి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు





ప్రజాశక్తి - అద్దంకి : కాకానిపాలెం, తిమ్మాయపాలెం, చక్రాయపాలెం, ధర్మవరం, బొమ్మనంపాడు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డివిఎం సత్యనారాయణ మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికి మన్నం రాఘవమ్మ, హనుమయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.5వేలు, విద్యా కమిటీ మాజీ చైర్మన్ బావోజి రూ.5వేలు హెచ్ఎంకు అందజేశారు. వివిధ కార్యక్రమాలకు దాతలు విరాళాలు ప్రకటించారు. ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాధవ్ కృష్ణ, ఏబీఎం ఖాదర్ మస్తాన్, కొల్లి సురేంద్ర బాబు, పిడి విష్ణు, మల్లాది సురేష్ బాబు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శాఫ్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య జెండా ఆవిష్కరించారు. చైర్పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ, దేసు పద్మేశు, కె అనంతలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక కోర్టు ఆవరణ, తహశీల్దారు కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ జివి సుబ్బారెడ్డి, పోలీస్ స్టేషన్లో సిఐ రమేష్ బాబు జండా ఆవిష్కరించారు. **పర్చూరు :** స్థానిక కోర్టులో న్యాయమూర్తులు ఎం సుభవాణి, ఎం శాంతి, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు నరేంద్రకుమార్, తహశీల్దారు సంధ్యశ్రీ, ఎస్ఐ చెంచుప్రసాద్, ఎంపిపి మేకా ఆనంద కుమారి, ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్, ఎంఇఒ వెంకట రామయ్య, ఆర్ఐ ప్రేమ్‌కుమార్, ఎఎస్ఐ కోటేశ్వరరావు సర్పంచి మల్లా అంజమ్మ, శ్రీనివాసరావు, చెరుకూరులో వైఎస్ఎంపిపి పాలేటి వీరయ్య, సర్పంచి పేరం సుబ్బారావు, కార్యదర్శి కొసన సత్యనారాయణ, సీనియర్ సిటిజన్ ఎ సూర్య నారాయణను సన్మానించారు. వైసిపి కార్యాలయంలో వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. వాయిస్ ఆఫ్ పర్చూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కల పంపిణీ చేశారు. మొక్కల పంపిణీలో ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు ఎస్‌కె జమాలుద్దీన్, ఎవి కృష్ణ పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, సీనియర్ నాయకులు నరిశెట్టి ఆచర్యులు, బి చినప్రభుదాసు, ఎం డేవిడ్, పోతురాజు, ఎ రామ్మోహనరావు, లావు నాగేశ్వరరావు, శివబ్రహ్మం, పులిపాటి రవి, చింతగుంట శ్రీనివాసరావు పాల్గొన్నారు. **చుండూరు :** తాసిల్దార్ కార్యాలయంలో బి కనకదుర్గ జాతీయ జెండా ఆవిష్కరిం చారు. విఆర్వోలు, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, వీఆర్ఏలు, విద్యార్థులు, పోలీసులు జెండా వందనం చేశారు. అన్ని గ్రామా సచివాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **సంతమాగులూరు :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం డి మస్తాన్ రావు అన్నారు. స్త్రీ శక్తి భవన ఆవరణలో 77వ స్వాతంత్ర్యం వేడుకలను మహిళా సమైక్య అధ్యక్షురాలు ఈ లక్ష్మీ శేషు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించారు. రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్, సచివాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. **పంగులూరు :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. సిపిఎం నాయకులు ఆర్ వినోద్ బాబు, పంచాయతీ కార్యదర్శి సునీత, గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, వైసిపి నాయకులు రామారావు, సిపిఎం కార్యదర్శి తలపనేని రామారావు, రాయిని వెంకట సుబ్బారావు మాట్లాడారు. ఎంపీడీవో రామాంజనేయులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంఈఓలు నాగభూషణం, వీరాంజనేయులు, పిఆర్ ఏఈ రామ్ కుమార్ మాట్లాడారు. **చెరుకుపల్లి :** తహసిల్దార్ బి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బి శ్రీనివాసరావు, ఎస్ఐ, ఎంఈఓ టి నవీన్ కుమార్, లాజర్, సబ్ రిజిస్ట్రార్ సిహెచ్ భీమాబాయి వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించారు. వైసీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ రత్న ప్రసాద్, మండల కన్వీనర్ పైనం ఏడు కొండలరెడ్డి, టిడిపి కార్యాలయం వద్ద టిడిపి నాయకులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **యద్దనపూడి :** ఎంపిడిఒ కృష్ణ కుమారి, పరిపాలనాధికారి మూర్తి, ఎంపిపి రజని, ఉప తహసీల్దార్ మస్తాన్‌రావు, సర్పంచ్ రేణుక బాలకోటేశ్వరరావు, ఎపిఒ రమేష్ బాబు, చిట్టి బాబు, లక్ష్మణరావు, సంజీవరావు, షాలిని పాల్గొన్నారు. **రేపల్లె :** మహానుభావుల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని తాసిల్దార్ డి మల్లికార్జునరావు అన్నారు. వైసీపీ కార్యాలయంలో యువ నాయకులు మోపిదేవి రాజీవ్, టిడిపి కార్యాలయంలోకార్యదర్శి జీవి నాగేశ్వరరావు, కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు, రామకృష్ణ పబ్లిక్ స్కూల్, మౌంట్ ఫోర్ట్ స్కూల్, జనసేన కార్యాలయంలో మహేష్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. **భట్టిప్రోలు :** పంచాయతీ పారిశుధ్య కార్మికులును ఘనంగా సత్కరించారు. ఉపసర్పంచ్ బుర్లే రాంప్రసాద్ 35మంది సబ్బులు, కె ఆయిల్, ఇతర వస్తువులు అందజేశారు. ఎంపిపి డి వి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, తహసీల్దార్ డి వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖర్, ఏఓ పిఆర్ డి ఊహరాణి పాల్గొన్నారు. **కొల్లూరు :** తోకలవానిపాలెంలో 77వ స్వాతంత్ర దినోత్సవంలో సర్పంచ్ టి కృష్ణమోహన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వి శ్రీనివాసరావు, కార్యదర్శి సాయి ప్రభువు, వి రాఘవేంద్రరావు పాల్గొన్నారు.





ప్రశంసా పత్రాలు అందుకుంటున్న చీరాల ఆర్‌డిఓ సరోజిని, తహశీల్దారు జె ప్రభాకరరావు, విఆర్‌ఒలు శేఖర్, సాల్మన్

చీరాలలో జాతీయ జెండా ఆవిష్కరణ



ప్రజాశక్తి - చీరాల: స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చీరాల ఆర్డీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సరోజినీ, వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, తహశీల్దారు జె ప్రభాకరరావు పాల్గొన్నారు.

వ్యక్తి పై లారీ డ్రైవర్ల దాడి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

లారీ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి పై లారీ డ్రైవర్లు దాడి చేయడంతో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మార్టూరులో చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని టీవీఎస్ షో రూమ్ వద్ద శివగంగ లారీ సర్వీస్ లో యద్దనపూడి మండలం అనంతవరంకు చెందిన తన్నీరు రామకృష్ణ సూపర్ వైజర్ గా పనిచేస్తున్నాడు. ఆఫీసులో అతనిపై అదే సంస్థలో గతంలో లారీ డ్రైవర్‌గా పనిచేసిన పర్చూరు మండలం నూతలపాడుకు చెందిన వ్యక్తి మరి కొంతమంది వ్యక్తులతో కలిసి ఇనప రాడ్లతో విచక్షణా రహితంగా దాడి చేశారు. లారీ డ్రైవర్ ఉద్యోగం పోవడానికి రామకృష్ణే కారణమంటూ ఆ వ్యక్తులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడిని స్థానికులు మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దాడికి పాల్పడ్డ వ్యక్తులలో కొంతమందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మణిపూర్ ఘటనపై క్రైస్తవుల శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - చీరాల



శాతి ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు

పట్టణంలో జీసస్ వర్షిప్ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మంగళ వారం శాంతి ర్యాలీ నిర్వహించారు. వర్షిప్ పాస్టర్ డాక్టర్ నోవా మాట్లాడుతూ క్రైస్తవులపై దాడులను ఖండించారు. ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని కోరారు. 77ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో మతం పేరుతో దాడులు బాధాకరమన్నారు.ఈ శాంతి ర్యాలీ పేరాల బాలాజీ ఫంక్షన్ హాల్ నుండి చిన్న రథం సెంటర్ మీదుగా గడియారస్థంభం వరకు సాగిగింది.

కలెక్టర్ తేనేటి విందుకు ప్రముఖులు

ప్రజాశక్తి - చీరాల



కలెక్టర్ విందులో బలరాం, కోన

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పి రంజిత్ భాష చీరాలలోని ఆయన బంగ్లాలో మంగళవారం రాత్రి తినేటి విందును ఏర్పాటు చేశారు. విందులో ఎంఎల్‌ఎలు కరణం బలరామకృష్ణమూర్తి, కోన రఘుపతి, ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, చీరాల వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్, జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీ ధర్, ఎస్పీ వకూల్ జిందాల్, అడిషనల్ ఎస్పీ పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలలో పండ్లు పంపిణీ

బాపట్ల : అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలో పండ్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ సూచనలతో ఫౌండేషన్ సెటిలర్ కళ్ళం హరినాధరెడ్డి, ఫౌండేషన్ సభ్యుల ఆర్థిక సహకారంతో ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ సిద్దార్థ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, చాపల సుబ్రహ్మణ్యం, పొట్నూరి బాలకృష్ణ, బజారు సుబ్బారావు, చేజర్ల సతీష్, దూళిపూడి గోపీచంద్, వెలగాల శ్రీనివాస్ యాదవ్, వీరేష్, వెంకటేశ్వర్లు, పంచాజ్ఞుల రామకృష్ణ, చల్లా రాజు, మోక శ్రీనివాసరావు, రాయుడు, సాయి పాల్గొన్నారు.



విజయవాడలో ప్రశంసా పత్రం అందుకుంటున్న సురేష్

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

బాపట్ల : పట్టణ ప్రణాళిక విభాగంలో ఉత్తమ సేవలు అదించిన కార్యదర్శి ఎ నరేష్ బాబు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో జివిడబ్ల్యువి, విఎస్‌డబ్ల్యుఎస్ డైరెక్టర్ జి లక్ష్మీషా, నరేష్ బాబుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. నరేష్ బాబును మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్ అభినందించారు.

వేటపాలెం : ఇన్చార్జి ఎంపిడిఒ కె నేతాజీ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల గుండా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇన్చార్జి ఆర్డబ్ల్యుఎస్ ఏఈ, దేశాయిపేట ప్రత్యేక అధికారి పి రామ్ కుమార్ ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్నారు. స్పెషల్ ఆఫీసర్ జై రాజాదెబోరా ఉత్తమ సేవా పథకం అందుకున్నారు, యుబిఐ మేనేజర్ సాయిని శ్రీనివాసరావు, కొత్తపేట విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ ఏ అంకమ్మరావు, చీరాల రూరల్ సిఐ ఏ మల్లికార్జునరావు, వేటపాలెం హెడ్ కానిస్టేబుల్ కాసిం, సెబ్ కానిస్టేబుల్ కె నాగూర్, దేశాయిపేట, అక్కయ్యపాలెం విఆర్వోలు నవ్య వాణి ,ఎం సత్యం ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ బి పద్మావతి, కొత్తపేట విలేజ్ సర్వేయర్ పి రాజులు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

నిజాంపట్నం : ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, తహశీల్దార్ నెహ్రూ బాబు, ఎంఈఓ శేషు గోపాలం, నిజాంపట్నం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రమేష్, ఎస్ఐ వెంకట రవి, ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలు ఆవిష్కరించారు.



అద్దంకి : ఉత్తమ సేవలు అందించిన మండలంలో 15మంది అధికారులకు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందజేశారు. తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఎస్ఓ అమర్నాథ్, ఎఒ కె వెంకటకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు, స్టేషన్లో పనిచేస్తున్న బి బ్రహ్మయ్య, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ చెంచయ్య, గుడిపాటి గోవర్ధన్, సివిల్ సప్లై డిటి ఆర్ వాసుదేవరావు, 104 డ్రైవర్ వై నరేష్,తహశీల్దారు కార్యాలయ సిబ్బంది జీవీఎస్ రామారావు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాసులు, సంజీవ్ నగర్ సచివాలయం డేటా ఎంట్రీ ఆపరేటర్ కె ఆంజనేయులు, సబ్‌రిజిస్ట్రార్ ఎస్‌కె అబ్దుల్ రెహమాన్, హెచ్‌డబ్ల్యుఓ ఎస్‌కెఎండి ముస్తఫా, అనుదీప్ ధర్మవరం, కో ఆపరేటివ్ సెక్టార్ ఇన్స్పెక్టర్ ఎం ఎం సురేష్ కుమార్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. మండల ప్రజలు వారికి అభినందనలు తెలియజేశారు.



జనసేన నేత ఆమంచి స్వాములుకు

అనధికార ఎస్కార్ట్‌గా 'కారంచేడు ఎస్‌ఐ'!

నిబంధనలకు విరుద్ధంగా బందోబస్తు నిర్వహించిన వైనం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్చూరు నియోజకవర్గంలోని కారంచేడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న జి.శ్రీనివాసరావు అలియాస్ డాల్ఫిన్ శ్రీను మంగళవారం చీరాల నియోజకవర్గంలో జనసేన నేత ఆమంచి శ్రీనివాసరావుకు (స్వాములు) పోలీసు వాహనంలో అనధికారికంగా ఎస్కార్టు విధులు నిర్వర్తించారు. ఇటీవలనే జనసేనలో చేరిన ఆమంచి స్వాములు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చీరాల నియోజకవర్గంలోని దేశాయిపేట వద్ద ఉన్న జనసేన కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. ముందుగా ఈ వేడుకల్లో పాల్గొనేందుకు పందిళ్ళపల్లి నుంచి ఎమ్మెల్యే స్టిక్కర్ వేసి ఉన్న కారులో బయలుదేరారు. కారంచేడు మండలంలో పోలీస్ బందోబస్తులో ఉండాల్సిన ఎస్ఐ పోలీస్ జీపులో ఆమంచి స్వాములుకు ఎస్కార్ట్‌గా వచ్చారు. అట్టహాసంగా పోలీస్ సైరన్‌తో వస్తున్న వాహనాలను చూసిన వారందరూ ఎవరో ఎమ్మెల్యే పోలీస్ ఎస్కార్ట్‌తో వస్తున్నారనుకున్నారు. తీరా దేశాయిపేట జనసేన కార్యాలయం వద్ద సదరు కారులో నుంచి ఆమంచి స్వాములు వెనుక పోలీస్ జీప్ లోంచి కారంచేడు ఎస్ఐ దిగారు. జనసేన నేత స్వాములు పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి అక్కడి యువకులతో ఫొటోలు దిగి బయలు దేరేంత వరకు కారంచేడు ఎస్ఐ అక్కడే ఉండి తన పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. చీరాల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సదరు కార్యక్రమంలో కారంచేడు ఎస్ఐ వచ్చి అనధికార విధుల్లో తరించడం విమర్శలకు తావిచ్చింది.

గత కొంత కాలం వరకు జిల్లా కేంద్రం బాపట్ల ఎస్‌బిలో విధులు నిర్వహించిన ఎస్ఐ శ్రీనివాసరావు పర్చూరు వైసిపి ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ సిఫార్సుతో కారంచేడు ఎస్ఐగా పోస్టింగ్ పొందినట్లు చెబుతారు. అప్పటి నుంచి ఇన్‌ఛార్జి ఆమంచి కనుసన్నల్లో ఎస్ఐ పనిచేస్తూ ఆయన ప్రత్యర్థులను కట్టడి చేస్తూ వచ్చారు. అధికార వైసిపి నేతలు చెప్పినట్లు పోలీస్ అధికార యంత్రాంగం పనిచేయడం నేడు సాధారణ విషయమే.. కానీ ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు అయిన ఆమంచి స్వాములు జనసేనలో ఉన్నారు. ఇద్దరు సోదరులకు మాటలు లేవని చెబుతున్నారు. ఆమంచి కృష్ణమోహన్ కనుసన్నల్లో పనిచేయాల్సిన కారంచేడు ఎస్ఐ హఠాత్తుగా ప్లేట్ ఫిరాయించినట్లుగా ఆమంచి స్వాములు వద్దకు చేరి అనధికారిక సేవలో తరించడం ఏమిటనేది అర్థం కాని విషయమైంది. కారంచేడు ఎస్ఐ నిర్వహించిన అనధికార పోలీస్ బందోబస్తు గురించి వివరణ కోరేందుకు ప్రయత్నించగా పోలీస్ ఉన్నతాధికారులెవరూ స్పందించలేదు.



ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున నుంచి 'ఉత్తమ' అవార్డు అందుకుంటున్న డిఎంహెచ్‌ఒ రాజ్యలక్ష్మి, డిపిఒ జివి.నారాయణరెడ్డి, డిఆర్‌డిఎ రవికుమార్, ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, ఆర్‌ఐఒ సైమన్ విక్టర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్‌అలీ, డిహెచ్‌ఒ యుగంధర్..

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

- అలరించిన సమ్మాన్ ఘాట్
- సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్
- స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు సన్మానం
- ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన శకటం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఒంగోలులోని పోలీస్‌పెరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖల ప్రగతిని వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. తొలుత మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్ ఆధ్వర్యంలో మహిళలు భారీ ర్యాలీ చేపట్టారు. జాతీయ జెండాలు చేతబూనిన మహిళలు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. తొలుత వ్యవసాయ శాఖ శకటం, చిరు ధాన్యాల ఆవశ్యకతను వివరిస్తూ జిల్లా ఉద్యాన శాఖ, ఏపిఎంఐపి శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటం ఆకట్టుకుంది. గృహ నిర్మాణాలను వివరిస్తూ హౌసింగ్ శకటం, వైఎస్ఆర్ జలకళ బోర్లు వేసే విధానాన్ని వివరిస్తూ జిల్లా నీటియాజమాన్య సంస్థ శకటాలు సాగాయి. పశు సంవర్ధక శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటాలు ఆకట్టుకున్నాయి. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పౌష్టికాహారం అంశాలను వివరిస్తూ ఐసిడిఎస్ శకటం ముందుకు సాగింది. పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్ష, 108, 104 వాహనాలు, ఫిష్ ఆంధ్ర స్టాల్‌ను ప్రదర్శిస్తూ జిల్లా మత్స్య శాఖ శకటాలు సాగాయి. ఐ.సీ.డీ.ఎస్., డ్వామా, వ్యవసాయశాఖల శకటాలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచి ప్రశంసా పత్రాలు పొందాయి.

ఫ్రీడమ్ ఫైటర్స్ కుటుంబసభ్యులకు సన్మానం

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను జిల్లా ఇన్‌ఛార్జి మేరుగు నాగార్జున, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి మలికా గార్గ్ ఘనంగా సన్మానించారు.

అలరించిన సమ్మాన్ ఘాట్

ట్రైనీ ఐపీఎస్ అధికారిణి అంకిత సురానా ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో చేపట్టిన సమ్మాన్ ఘాట్ అలరించింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున పోలీస్ పెరేడ్‌ను సందర్శించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పతంజలి యోగా టీచర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూర్యవందన యోగాసనాలు ఆకట్టుకున్నాయి.

సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్

ఒంగోలులోని వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చందూ డ్యాన్స్ అకాడమీ, సూర్య విద్యానికేతన్ , ఒంగోలు బండ్లమిట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్, కొప్పోలు డ్రీమ్స్ హైస్కూలు, సంతపేట ఆక్స్‌ఫర్డ్ స్కూలు, నెక్ట్స్ జెన్ స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

24 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు

తమ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేసేలా 24 ప్రత్యేక స్టాల్స్ ను కూడా అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ, జల వనరుల శాఖ, జగనన్న స్వచ్ఛ సంకల్పం, పరిశ్రమల శాఖ, శాస్త్రీయ, సాంకేతిక విభాగ శాఖ, ఒంగోలు కార్పొరేషన్, అటవీ శాఖ, గనులు, భూగర్భ జల శాఖ, మత్స్య శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, రెవెన్యూ, ఐసిడిఎస్, పశు సంవర్ధక శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల ద్వారా లబ్ధి పొందుతున్న 5711 మందికి రూ.143.48 కోట్ల విలువైన బ్యాంకు చెక్కులను పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా జాతీయోద్యమ త్యాగ మూర్తులు పేరుతో డాక్టర్ డి. వెంకటేశ్వర్ రెడ్డి రచించిన పుస్తకాన్ని మంత్రి, ఇతర అధికారులు ఆవిష్కరించారు.

257 మందికి ప్రశంసా పత్రాలు

వివిధ శాఖలలో ఉత్తమ పనితీరు కనబరిచిన 257 మంది అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున ప్రశంసా పత్రాలు అందించారు.

ఇళ్ల పట్టాలలో స్కాం జరిగిందని నిరూపిస్తే..

రాజకీయాల నుంచి తప్పుకుంటా..

- మాగుంట, నేను ఒంగోలు నుంచే పోటీ చేస్తాం..
- ఎమ్మెల్యే బాలినేని వెల్లడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలులో వచ్చే నెలలో పేద లకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఇళ్ల పట్టాలలో స్కాం జరిగిందని కొంతమంది ఆరోపణలు చేస్తున్నారని, ఆ ఆరోపణలు రుజువు చేస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో కలిసి ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సభలో బాలినేని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను వైసిపి తరపున ఒంగోలు నుంచే పోటీ చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు పోలీసుల నోటీసులు

క్రిమినల్ కేసులు పెడతామని బెదిరింపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ ఉద్యోగులు, స్ట్రగుల్ కమిటీ నాయకుల పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 17న జరగ బోయే చలో విజయవాడ సమావేశానికి అనుమతి లేదని, ధర్నాకు వెళితే క్రిమినల్ కేసులు పెడతామని పోలీసులు బెదిరిస్తున్నారు. తమకు తెలియకుండా ఊరు దాటవద్దని పోలీసులు బెదిరించి సుమారు 15 మంది ఉద్యోగులు, స్ట్రగుల్ కమిటీ నాయకులకు నోటీసులు ఇచ్చారు. మార్కాపురం డివిజన్ స్ట్రగుల్ కమిటీ స్థానిక నాయకుడు ఎస్కె అఖిల్ బాషాకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. జిల్లాలోని ఆయా రెవెన్యూ డివిజన్ పరిధిలోని స్ట్రగుల్ కమిటీ నాయకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నోటీసులు ఇచ్చారు. 17న చలో విజయవాడ వాయిదా పడిందని నేతలు చెబుతున్నా పోలీసులు పట్టించుకోవట్లేదు.



నోటీసులు అందుకుంటున్న ఉద్యోగి

ఉద్రిక్తంగా పాకల సర్పంచ్ ఎన్నిక

- టిడిపి నేతలపై కేసు నమోదు
- తప్పుడు కేసులపై పోరాడతామన్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాకల గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నికలు ఉద్రిక్తంగా మారిపోయాయి. తెలుగుదేశం, వైసిపి రంగంలోకి దిగాయి. వైసీపీ ముందే పోలీస్ స్టేషన్ గడప కూడా తొక్కడం జరిగింది. పంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నామినేషన్ల ఘట్టం పూర్తయ్యేంత వరకు నామినేషన్ల ఉపసంహరణ వరకు అలా సైలెంట్‌గా సాగుతూ వచ్చింది. వైసీపీ అభ్యర్థిగా ప్రకటించిన కొక్కిలిగడ్డ స్వాములమ్మ నామినేషన్ నుంచి బయటికి వెళ్లిపోయారు. రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన కురు ప్రసన్నకుమార్‌ను వైసీపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ ప్రకటించే క్రమంలో నామినేషన్ల ఉపసంహరణ చివరి ఘట్టంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ ఏకగ్రీవం కోసం తీవ్ర ప్రయత్నాలు మొదలు పెట్టారు. వైసీపీ అభ్యర్థులను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేశారు. తెలుగుదేశంకు అది బెడిసి కొట్టింది. దీంతో ఎన్నికలకు సిద్ధమైపోయారు. సోమవారం రాత్రి వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కురు ప్రసన్న కుమార్ తనను కిడ్నాప్ చేశారని, టిడిపి నాయకుల వల్ల ప్రాణ హాని ఉందని సిఐ దాచేపల్లి రంగనాథ్‌కు, ఎస్సై టి శ్రీరామ్‌కు ఫిర్యాదు చేశారు. ఇది పాకల గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఉప ఎన్నికల సమయంలో ఇలా జరగటం చర్చగా మారింది. వైసీపీ నాయకులు తెలుగుదేశం నాయకులపై కేసులు పెట్టడంతో ఈ విషయం ప్రస్తుతం హల్‌చల్ చేస్తోంది. కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం నాడు పాకల తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమై.. కేసులకు భయపడే ప్రసక్తే లేదని, పోలీసులు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వైసీపీకి అభ్యర్థి లేక రెబల్ అభ్యర్థికి కండువా వేసి తమ అభ్యర్థి అంటూ సంకలు ఎగరేసుకుంటున్నారని వివరించారు. పోలీసులు నమోదు చేసిన కేసుపై సమగ్ర విచారణ జరిపితే అన్నీ బయటకు వస్తాయని వివరించారు. తప్పుడు ఆరోపణలు, తప్పుడు కేసులు పెట్టడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు. పోలీసులు కూడా వైసిపి నాయకులు చెప్పిన మాటలు విని కేసులు నమోదు చేయించడం, ఫిర్యాదులు ఇష్టం వచ్చినట్టు మార్చేయడం జరుగుతుందని మండిపడ్డారు. ఏదిఏమైనా పాకల సర్పంచి ఉప ఎన్నికల వ్యవహారం ప్రస్తుతం ఉద్రిక్తంగా మారింది. ఈ నెల 19న జరిగే ఎన్నికలు ఎలాంటి ఘటనలకు దారితీస్తాయో చూడాలి.

టిటిడి చైర్మన్‌ను కలిసిన మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టీటీడీ చైర్మన్‌గా నియమితులైన భూమన కరుణాకరరెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారిద్దరూ కొద్దిసేపు రాజకీయాల పట్ల చర్చించుకున్నారు. మంత్రి వెంట యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన పలువురు ఉన్నారు.



కరుణాకరరెడ్డిని సత్కరిస్తున్న సురేష్